## అమరజీవి త్యాగంపైనే వెలసిన ఉమ్మడి తెలుగు రాష్ట్రాల పునాదులు : ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**జనసముద్రంన్యూస్,మాచర్ల, మార్చి 16:**
అమరజీవి స్వర్గీయ శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగంపైనే ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఉన్నతికి పునాదులు వెలశాయని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. సోమవారం పొట్టి శ్రీరాములు 125 వ జయంతి సందర్భంగా స్థానిక పార్క్ సెంటర్ నందు పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో జూలకంటి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అమరజీవి అమర్ రహే అంటూ చేస్తున్న నినాదాల మధ్య పొట్టి శ్రీరాముల విగ్రహానికి పూలమాల వేసి,ఘనంగా నివాళులర్పించారు.
అనంతరం కార్యక్రమంలో పెద్దసంఖ్యలో పాల్గొన్న వారికి అల్పహారాన్ని ఆయన చేతుల మీదిగా అందజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాంధేయ మార్గంలో నిరాహారదీక్షలు చేసి, స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని, భాషా ప్రయుక్త రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన ధన్యజీవి పొట్టి శ్రీరాములు అని గుర్తు చేశారు. ఆయన అడుగుజాడలను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అవమానాలే కాదు.., అభివృద్ధి విషయంలో ఆంధ్రప్రదేశ్ నష్టపోతోందని ఆ మహనీయుడు అవేదన చెందారని గుర్తు చేశారు.
ఆ త్యాగమూర్తికి గుర్తుగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ నేడు ఏపీ రాజదాని అమరావతిలో 6.5 ఎకరాల్లో 58 అడుగుల పొట్టి శ్రీరాముల కాంస్య విగ్రహాన్ని, స్మృతి వనాన్ని నిర్మిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు గర్నె శ్రీనివాసరావు, యువజన అధ్యక్షులు కొత్తూరి చందు, నాయకులు కూనిశెట్టి వెంకటేశ్వర్లు, కజ్జం సైదయ్య, సూరె ఎలమంద, పోలూరి నరసింహారావు, పోలా సత్యం, కండె సత్యనారాయణ , కంభంపాటి అనిల్, చంటి, భవనారి వెంకటేశ్వరరావు, బచ్చు రామారావు, భవనారి కోటేశ్వరరావు, విడేల ప్రసాదు, ఏచూరి సురేష్, మారం వంశీకృష్ణ,కూటమి పార్టీల నాయకులు తదితరుల పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి టీకాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిప్యూటీ డైరెక్టర్ మాలకొండయ్య







**జనసముద్రం వీరబల్లి మార్చ్ 16**
వీరబల్లి మండలంలోని ఓదివీడు గ్రామంలో గాలికుంటు వ్యాధి టీకాలను వేస్తున్న చోటుకి వచ్చి డిప్యూటీ డైరెక్టర్ మాలకొండయ్య విచారించడం జరిగింది. అక్కడ ఉన్న రైతులను అందరినీ పిలిచి వ్యాక్సినేషన్ వేయించుకోమని చెప్పడం జరిగింది. ప్రతి ఒక్క రైతును వాక్సినేషన్ వేయించుకోవడం వల్ల జబ్బును పడకుండా పశువులు కాపాడుకోవడం జరుగుతుందని చెప్పడం జరిగింది. ఈ వ్యాక్సినేషన్ ప్రోగ్రాం 16- 0 3 -2026 నుండి 29- 0 3 -2026 వరకు ప్రతి రైతు సేవా కేంద్రం నుండి ఉదయం 6 నుండి 10 గంటల వరకు వాక్సినేషన్ వేయడం జరుగుతుందని తెలిపారు. తరువాత ఒదివిడు ఎర్రం రాజు గారి పల్లెలో మిల్క్ సెంటర్ ను పరిశీలించడం జరిగింది. మిల్క్ సెంటర్లో డాక్టర్ నక్క గణేష్ వచ్చి పాల నాణ్యతను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుధాకర్ మరియు ఆంజనేయులు మరియు శ్రీనివాసులు మరియు రైతులు పాల్గొనడం జరిగింది. ఈ వ్యాక్సినేషన్ ప్రోగ్రాం ఏ హెచ్ ఏ ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

## ఆర్ఎంఎస్ ర్యాంకును సాధించిన మురళి యుపి స్కూల్ విద్యార్థిని అభినందించిన సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి జనసముద్రం న్యూస్ మార్చి 16**
అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని మురళి యుపి స్కూల్ విద్యార్థి పణి రామ్ వర్మ రాష్ట్రీయ మిలిటరీ స్కూల్ (ఆర్ఎం ఎస్ ) ప్రవేశ పరీక్షలో 150 మార్కులకు గాను 138 మార్కులు సాధించి దక్షిణ భారతదేశంలో ఉత్తమ ర్యాంకు సాధించినందుకు రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు అభినందించారు.
సోమవారం రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో పణి రామ్ వర్మను మరియు ఆయన తల్లిదండ్రులను ప్రసాద్ బాబు మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు
ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ ఉమ్మడి కడప జిల్లాలో వెనుకబడిన ప్రాంతమైన రాయచోటి నుండి మురళి యుపి స్కూల్ విద్యార్థి ఆర్ఎంఎస్ ర్యాంకు సాధించడం ఎంతో గర్వకారణమని అన్నారు. దేశంలోనే అతి తక్కువ స్కూల్స్ ఉన్న రాష్ట్రీయ మిలిటరీ స్కూల్ ప్రవేశ పరీక్షలో ప్రతి ఏడాది మురళి యుపి స్కూల్ విద్యార్థులు ర్యాంకులు సాధించడం
అభినందనీయమని పేర్కొన్నారు
అలాగే జవహర్ నవోదయ, రాష్ట్రీయ మిలిటరీ స్కూల్, ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ వంటి పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న విద్యార్థులను, పాఠశాల యాజమాన్యాన్ని మరియు ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.
ఈ కార్యక్రమంలో నోబెల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి కొండూరు మురళీమోహన్ రాజు, విద్యార్థి తండ్రి శివరామరాజు తదితరులు పాల్గొన్నారు.

## బండపల్లె గ్రామం బైనేని హరిజనవాడలో ఆలయ నిర్మాణపనులను పరిశీలించిన శ్రీకాంత్ రెడ్డి





**రామాపురం జనసముద్రం న్యూస్ మార్చి 16**
రామాపురంమండలం బండపల్లె గ్రామం బైనేని హరిజనవాడలో నిర్మాణ దశలో ఉన్న శ్రీరామాలయాన్ని సోమవారం స్థానిక ప్రజలతో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పరిశీలించారు. గత వైఎస్ఆర్ సిపి ప్రభుత్వ హయాంలో టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రూ.10 లక్షల నిధులను ఆయన మంజూరు చేయించారు. నిర్మాణ పనులు దాదాపు పూర్తి కావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఆలయం ఇది పల్లె ఆధ్యాత్మిక ఐక్యతకు ప్రతీక అని ఆయన పేర్కొన్నారు.
బైనేని హరిజన వాడ వాసులతో శ్రీకాంత్ రెడ్డి ఆత్మీయ, ప్రేమానురాగాలుతోమమేకమై,వారిని పేరు పేరునాపలకరించారు.ఈ సందర్భంగా స్థానిక దళితులు మాట్లాడుతూ గత వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం తమ అభివృద్ధి, సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు అమలు చేసిందని గుర్తుచేశారు. బైనేని హరిజన వాడలో రామాలయం నిర్మాణానికిరూ 10 లక్షల నిధులు మంజూరు చేయించడం పట్ల శ్రీకాంత్ రెడ్డి కి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
బండపల్లె గ్రామం దిగువ హరిజనవాడకు విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డికి దళితులు ఆత్మీయ స్వాగతం పలికారు. ప్రతి ఒక్కరిని ఆయన పేరుపేరునా పలకరిస్తూ, వారి కష్టసుఖాలు తెలుసుకుంటూ మమేకమయ్యారు.

## జిల్లాలికలెక్టర్ శ్రీ, దేనేష్ కుమార్( IAS )కి వినతిపత్రం

**- ఉగాది, వసంత నవరాత్రులు మరియు శ్రీరామ నవమి ఉత్సవాల నిర్వహణకు ప్రత్యేక నిధులు కేటాయించి తగిన సదుపాయాలు కల్పించుట గురించి వినతి పత్రం**



**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరితేది16**
అల్లూరి జిల్లా పాడేరు భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్న జనతా వారధి కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వచ్చిన వినతుల మేరకు త్వరలో జరగనున్న ఉగాది, వసంత నవరాత్రులు మరియు శ్రీరామ నవమి పర్వదినాల సందర్భంగా జిల్లా పరిధిలోని రామాలయాలు, అమ్మవారి ఆలయాలతో పాటు గ్రామ దేవతల ఆలయాల్లో ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఆర్థిక వనరులు చాలాచోట్ల లేవని ఆలయ కమిటీలు మరియు భక్తులు తెలియచేసిన నేపథ్యంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా ప్రత్యేక నిధులు కేటాయించి ఆలయ ప్రాంగణాల శుభ్రత, విద్యుత్ దీపాలంకరణ, ప్రత్యేక పూజలు, శ్రీ సీతారామ కల్యాణం, ప్రసాదం మరియు అన్నదానం కార్యక్రమాలు, భక్తులకు తాగునీరు, తాత్కాలిక పందిళ్లు, భద్రత మరియు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే ఉగాది సందర్భంగా ప్రజలు పెద్ద ఎత్తున కొనుగోళ్లు చేసే మార్కెట్ ప్రాంతాల్లో శుభ్రత, తాగునీటి సదుపాయం, ట్రాఫిక్ నియంత్రణ, తాత్కాలిక షెడ్లు మరియు భద్రతా ఏర్పాట్లు చేయవలసిన అవసరం ఉంది
అందువల్ల ఉత్సవాలు వైభవంగా నిర్వహించబడేందుకు మరియు ఉగాది మార్కెట్లలో ప్రజలకు తగిన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయచున్నాము.
ఈకార్యక్రమంలో లో జనతా వారధి కన్వీనర్ మినుముల గోపాల పాత్రుడు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కుడుముల వెంకటరమణ భారతీయ జనతా యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు జి కృష్ణ గారు, సురేష్ తది తరులు పాల్గొన్నారు.

## రూ. 132 కోట్లతో “అమృత్” పనులకు శ్రీకారం..!

**- చంద్రవంక వాగుకు సెఫ్టీ వాల్స్ నిర్మిస్తాం..!**
**- ప్రతి లబ్ధిదారుడికి టిడ్కో ఇళ్లు..!**
**- మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**





**జనసముద్రంన్యూస్, మాచర్ల, మార్చి15;**
పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు రూ. 132 కోట్ల వ్యయంతో అమృత్ స్కీం ద్వారా కూటమి ప్రభుత్వం త్వరలో పనులకు త్వరలో శ్రీకారం చుడుతున్నామని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చివరి కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 18 అంశాలపై రూపొందించిన ఎజెండాను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. అలాగే రూ. 2.25 కోట్లతో పట్టణంలో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో చేపడుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో కొన్ని ఇబ్బందులు తలెత్తినా.. ప్రజలకు దీర్ఘకాల ప్రయోజనాలు కలిగిస్తాయన్నారు. పదిమందికి ఉపయోగపడే పనుల్లో రాజీ పడాల్సిన పని లేదని అధికారులను ఆదేశించారు. అంతేకాక, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు, వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో పట్టణంలో జరిగినా.., జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. రానున్న రోజుల్లో మున్సిపాలిటి పరిధిలో మరిన్నీ అభివృద్ధి పనులు చేపడతామన్నారు.

**చంద్రవంక వాగుకు సేఫ్టీ వాల్స్ నిర్మిస్తాం..!**
చందవంక వాగుకు ఇరువైపుల సెఫ్టీ వాల్స్ నిర్మిస్తామని ఎమ్మెల్యే జూలకంటి హామీ ఇచ్చారు. ఇప్పటికే ఈ విషయంపై ప్రణాళికలు సిద్ధం చేసి, ప్రభుత్వానికి అందజేశామని చెప్పారు. వర్షకాలం వచ్చిందంటే ప్రతిసారి చంద్రవంక పొంగి, వరదలకు దారి తీస్తోందని, అటువంటి పరిస్థితికి చెక్ పెట్టేందుకుకట్టుదిట్టమైనచర్యలుతీసుకుంటున్నామన్నారు. అలానే చంద్రవంక అక్రమణల తొలగింపు, వాగు వెడల్పు, పూడికతీత పనులు వంటి పనులు ఏకకాలంలో చేపట్టి, వాల్స్ నిర్మిస్తామన్నారు. అలా చేసిన నాడే వరదలకు శాశ్వత పరిష్కారం చూపించవచ్చునని అభిప్రాయపడ్డారు.

**ప్రతి లబ్ధిదారుడికి టిడ్కో ఇళ్లు అందజేస్తాం..!**
పట్టణంలో ఆనాడు టీడీపీ ప్రభుత్వంలో చేపట్టిన టిడ్కో ఇళ్లను అర్హులైన లబ్ధిదారులందరికీ అందజేయాలని అధికారులను ఎమ్మెల్యే జూలకంటి ఆదేశించారు. వివిధ కారణాలతో రిజెక్ట్ అయిన ఇళ్ళను, నివాసంలేని లబ్ధిదారులను గుర్తించి, వారికి కేటాయించాలని సూచించారు. ఆసక్తి చూపని పాత లబ్ధిదారులను గుర్తించి, వారి స్థానంలో మరోకరి అవకాశం కల్పించేలా యుద్ధప్రతిపాదికన చర్యలు చేపట్టాలని కోరారు. అందుకుగానూ, మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. త్వరలో సోలార్ పార్క్ ను ఏర్పాటు చేసి, మున్సిపల్ కార్యాలయం పరిధిలో వస్తున్న విద్యుత్ బిల్లులకు చెక్ పెట్టేలా చర్యలు చేపడతామని వివరించారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, చైర్మెన్ మదార్ సాహెబ్, కౌన్సిల్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## సామాజిక సేవా కిరణం యర్రగుంట జయన్న.

**-విద్యార్థినికి రూ, 15,000లు ఆర్థిక సహాయం.**
**-సమాజ సేవాకుడు. యర్రగుంట వాసి,జయన్న.**

**కుందుర్పి, 16, మార్చి, జనసముద్రం న్యూస్ :**
సామాజిక సేవా కిరణం యర్రగుంట జయన్న అని ఆయన సేవలను ఆ గ్రామస్తులు కొనియాడారు. ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థినికి సామాజిక సేవాకుడు యర్రగుంట జయన్న రూ,15,000లును ఆదివారం ఆర్థిక వితరణ చేసి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు.
తద్వారా మండలంలోని యర్రగుంట గ్రామానికి చెందిన కె.ప్రియా అనే అమ్మాయికు చిన్నప్పుడే తల్లి చనిపోవడంతో తండ్రి రెండవ పెళ్ళి చేసుకున్నాడు. ప్రియా చిన్నప్పటి నుంచి అమ్మమ్మ వాళ్ళ ఇంట్లో ఉంటూ తండ్రి ,మేన మామల సహకారంతో చదువుకుంటూ ముందుకు వెళుతున్నారు.చిన్నప్పటి నుంచి అంబేద్కర్ గురుకుల పాఠశాలలో చదువుతూ చదువులో ముందు వరుసలో వుండేది.ఇంటర్ పూర్తి చేసుకున్న తర్వాత ఇంజినీరింగ్ లో సీటు రావడంతో అర్ యస్ ఆర్ ఇసి ,ఇంజనీరింగ్ కాలేజ్ కడనూతల ,నెల్లూరు జిల్లాలో ప్రవేశం పొందారు .చదువుపైన ఎంతో ఆసక్తి కలిగి ఉన్నప్పటికీ కళాశాలలో ఫీజు కట్టడానికి కూడా ఆర్థిక స్థోమత లేకపోవడంతో ఎర్రగుంట గ్రామ నివాసి, గుంతకల్లు యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్, జయన్నను సంప్రదించగా మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి కళాశాల ఫీజు 15 ,000లును అమ్మాయి వాళ్ళ అమ్మమ్మ గంగమ్మకు గ్రామ పెద్దలు బి. శివలింగప్ప,మాజీ సర్పంచ్, జయన్న వాళ్ళ అన్న వన్నూరస్వామి సమక్షంలో అందచేసి తన దాతృత్వంను మరోసారి చాటు కున్నారు.భవిష్యత్తులో కూడా వీలైనంత వరకు సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళుతానని,సేవ చేయడం ఒక వరంగా భావిస్తున్నానని చెప్పారు.జయన్న మాట్లాడుతూ. సొంత ఊరిలో సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. సమాజంలో ఇలాంటి నిరుపేద విద్యార్థులు మంచి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత చదువులో బాగా రాణించి ఉన్నత ఉద్యోగాలు పొందాలని సూచించారు.పేదరికం కారణంగా ఎవరు విద్యకు దూరం కాకూడదు అని ప్రతీ సంవత్సరం ప్రభుత్వాలు తోడ్పాటును అందిస్తున్నాయి.అందులో



భాగంగా మన వంతు సహాయంగా మనం కూడా వీలైనంత వరకు సాటి మనిషికి సహాయం చేసినప్పుడే జీవితానికి సార్థకత ఉంటుందని తెలిపారు.
గ్రామ ప్రజలు మాట్లాడుతూ. కోట్లు కూడబెట్టిన ఇతరులకు దానం చేయాలంటే కొందరికి మనసు ఉండదున్నారు.ఆపదలో సహాయం చేయాలంటే దానికి పెద్ద మనసు ఉంటేనే సాధ్యమవుతుందిన్నారు.అటువంటి గొప్ప మనసున్న వ్యక్తి మా సొంత గ్రామానికి చెందిన వారు కావడం గత ఇరవై సంవత్సరాలుగా తన శక్తి మేరకు అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ఉండటం మా గ్రామానికి గర్వంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వన్నూరస్వామి, సురేష్ ,ఫీల్డ్ అసిస్టెంట్ ,తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది.
## ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్.

**జనసముద్రం న్యూస్,మార్చి 16**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల.**
గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు ద్వారకాతిరుమలలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు గోపాలపురం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు, ద్వారక తిరుమల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఇమ్మడి రత్నజి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ లంకా సత్యనారాయణ , ద్వారకతిరుమలసొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు హాజరై మహానాయకుడి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.
**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...**
పొట్టి శ్రీరాములు త్యాగం మరవలేదన్నారు.ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడని ,ఆయనకు నివాళిగా రాష్ట్ర



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ , 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి రాష్ట్ర అవతరణకు కృషిచేసిన మహనీయుడుకి కూటమి ప్రభుత్వం ప్రజా రాజధాని అమరావతిలో 58 అడుగుల కాంస్య విగ్రహం ఏర్పాటుచేసిముఖ్యమంత్రిసోమవారంప్రారంభించారు .అలాగే నెల్లూరు జిల్లాకు ఆయన పేరు పెట్టడం ఆయనకు కూటమి ప్రభుత్వం ఇచ్చే గౌరవంమన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ దేవరపల్లి వీరస్వామి చౌదరి ,మండల



బిజెపి అధ్యక్షులు చిలకా వీరస్వామి , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ సొసైటీ చైర్మన్లు, అక్కిశెట్టి సుధాకర్ , అద్దంకి శేఖర్ , టౌన్ ప్రెసిడెంట్ కోట అంజిబాబు, బిజెపి మెట్టపల్లి మాణిక్యాలరావు,గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు గువ్వల మావుళ్ళ రావు ద్వారకాతిరుమల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఇమ్మడి శ్రీనివాసరావు , ఆర్యవైశ్య పెద్దలు ఇమ్మడి శ్రీనివాసరావు , ఆర్యవైశ్య,గ్రామ కూటమి నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ రికార్డులకు నష్టం వాటిల్లితే బాధ్యులు ఎవరు: డా. షేక్ మహబూబ్ వలి

**తర్లపాడు మార్చి 16 (జన సముద్రం న్యూస్)**

తర్లపాడు మండలం తుమ్మలచెరువు గ్రామంలోని జెడ్పిహెచ్ ఉన్నత పాఠశాలలో బాధ్యతారహితంగా విధులు నిర్వహిస్తున్నారని ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం చైర్మన్ డా. షేక్ మహబూబ్ వలి ఆరోపించారు. పాఠశాల వాచ్‌మెన్ ఫిబ్రవరి 22 నుండి మార్చి 8 వరకు విధులకు హాజరు కాకపోయినా, దీనిపై ప్రధానోపాధ్యాయులు సరైన సమాధానం ఇవ్వలేదని తెలిపారు.

ఈ విషయాన్ని మండల విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. అలాగే మార్కాపురం జిల్లా ప్రజా సమస్యల వేదికలో సబ్ డివిజన్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. పాఠశాలలో దశాబ్దాల నాటి విద్యార్థుల రికార్డులు, ప్రస్తుత విద్యార్థుల విలువైన డాక్యుమెంట్లు






ఉన్నాయని, వాటికి నష్టం వాటిల్లితే బాధ్యులు ఎవరు అని ప్రశ్నించారు.

ఇంకా పాఠశాలకు సంబంధం లేని కొంతమంది వ్యక్తులు ఆవరణలోకి వస్తున్నారని, దీనిపై కూడా స్పష్టమైన సమాధానం లేదని విమర్శించారు.

ఈ అంశంపై విద్యాశాఖ ఉన్నతాధికారులు విచారణ జరిపి ప్రధానోపాధ్యాయులు మరియు వాచ్‌మెన్‌పై తగిన చర్యలు తీసుకోవాలని మీడియా ద్వారా డిమాండ్ చేశారు.

# కొయ్యలగూడెం మార్కెట్ యార్డ్ కమిటీ సమావేశం

## రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం**
**మండల రిపోర్టర్ ఈ.మనోహర్, మార్చి 16,**

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, కొయ్యలగూడెం మార్కెట్ యార్డ్‌లో నిర్వహించిన మార్కెట్ యార్డ్ కమిటీ సర్వసభ్య సమావేశంలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొన్నారు. అనంతరం కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "రైతన్న మీకోసం" కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతులకు ప్రభుత్వం అమలు చేస్తున్న పలు వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలపై అవగాహన కల్పించారు. రైతుల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పేర్కొన్నారు. రైతులు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు, మార్కెట్ యార్డ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతులకు అందిస్తున్న ప్రత్యేక సేవలు, పథకాల వివరాలతో రూపొందించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. రైతులకు మెరుగైన ధరలు,



మార్కెటింగ్ సౌకర్యాలు, సాగుకు అవసరమైన సాంకేతిక సహాయం అందించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని

తెలిపారు, అనంతరం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వెంటనే పరిష్కారం అందించే విధంగా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించిందన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పంట భీమా, పంటలకు సరైన ధరలు వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు, మార్కెట్ యార్డుల అభివృద్ధి ద్వారా రైతులకు మరింత లాభం చేకూరేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పొట్ట రామారావు, వైస్ చైర్మన్ రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఆకుల అరుణ, రాష్ట్ర ఎడ్యుకేషనల్ కమిటీ సభ్యురాలు పెండ్యాల రమాదేవి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ చింతల వెంకటరమణ, సొసైటీ ప్రెసిడెంట్లు దగ్గిన శ్రీనివాస్, యనమదల ప్రసాద్, జనసేన మండల అధ్యక్షులు తోట రవి, టిడిపి మండల అధ్యక్షులు పారేపల్లి రామారావు, బిజెపి మండల అధ్యక్షులు గోలిశెట్టి వాసు, జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి మద్ద తేజ, మన్నిడి సాయిబాబా,పారేపల్లి నరేష్,టౌన్ ప్రెసిడెంట్ మాదేపల్లి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ సెక్రటరీ ఉన్నమట్ల మోహన్, వ్యవసాయ శాఖ ఏడీ బుజ్జిబాబు, మండల వ్యవసాయ శాఖ అధికారి పోసరావు, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో కిరణ్ కుమార్, ఏఎంసీ డైరెక్టర్ స్వాతి తదితరులు, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# జాతీయ ఆహార భద్రత మరియు పోషణ మిషన్ పై రైతులకు అవగాహన

**అర్థవీడు మార్చి 16 (జనసముద్రం న్యూస్)**

అర్ధవీడు మండలంలోని కాకర్ల గ్రామంలో జాతీయ ఆహార భద్రత మరియు పోషణ మిషన్ కార్యక్రమంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఇంచార్జ్ మండల వ్యవసాయ అధికారి జి. శివగంగ ప్రసాద్ మాట్లాడుతూ రబీ సీజన్‌లో సాగు చేసిన పప్పు, శనగ మరియు వరిలో కోత అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు.

అదేవిధంగా శనగ కొనుగోలు కేంద్రాలకు పంటను తీసుకువెళ్లే ముందు రైతులు పాటించాల్సిన ముందస్తు చర్యలు, ధాన్యం నాణ్యతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో విఐఏ ఉమర్ మరియు గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు



# కారంపూడి లో ఎస్.పేట సీసీ రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి..!

**జనసముద్రంన్యూస్, కారంపూడి, మార్చి 16;**

పల్నాడు జిల్లా కారంపూడి మండల పరిధిలోని ఒప్పిచర్ల గ్రామంలో నియోజకవర్గంలోనే అతి పొడవైన, భారీ వ్యయంతో నిర్మిస్తున్న ఎస్ పేట సిసి రోడ్డును సోమవారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పరిశీలించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో రూ. కోటి, 10 లక్షలతో నిర్మిస్తున్న ఈ రోడ్డును ఎమ్మెల్యే జూలకంటి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యత లోపాలు తలెత్తకుండా ఎంతో కచ్చితత్వంతో నిర్మించాలని అధికారులు, గుత్తేదారును ఆయన ఆదేశించారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..**





ఒప్పిచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యను అభ్యసించి, 10వ తరగతిలో రాష్ట్రంలోని ప్రథమ స్థానం మార్కులు సాధించిన విద్యార్థిని పావని చంద్రిక కోరిక మేరకు మంత్రి లోకేష్ ప్రత్యేక నిధులు కేటాయించి, ఈ రోడ్డును నిర్మిస్తున్నారని ఆయన చెప్పారు. గ్రామంలో ఈ రోడ్డు నిర్మాణంతో మూడు దశాబ్దాల ప్రజల ఆకాంక్షను కూటమి ప్రభుత్వం నెరవేర్చినట్లయిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
జనసముద్రం
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
जनासमुद्रम न्यूस Janasamudram News జన సముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు
తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
www.janasamudram.com
www.epaper.janasamudram.com
సంప్రదించండి..9494184136

# హెల్మెట్.కుటుంబానికి రక్ష



**జనసముద్రం న్యూస్ ,మార్చి 16**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల.**

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వారి జీవితానకే కాదు కుటుంబానికి కూడా రక్షణ అని భీమడోలు ఇన్స్పెక్టర్ కృష్ణ అన్నారు.ఏలూరుజిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఏలూరు డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్ ఆదేశాల పై భీమడోలు ఇన్స్పెక్టర్ కృష్ణ , భీమడోలు ఎస్.ఐ మదీనా భాషా ద్వారక తిరుమల ఎస్.ఐ టి.సుధీర్ ,పోలీస్ సిబ్బంది తో కలిసి ఎన్ హెచ్ -16 ఎం.నాగులపల్లిలో రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తూ హెల్మెట్ స్పెషల్ డ్రైవ్ సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసులు జరిమానాలు విధించకుండా, హెల్మెట్ లేని 120 మంది వాహనదారులకు అక్కడికక్కడే హెల్మెట్లు కొనుగోలు చేయించి వాటిపై అవగాహన కల్పించారు. పోలీసులు మాట్లాడుతూ..ప్రాణాపాయం నుండి రక్షణ రోడ్డు ప్రమాదాల్లో మరణాలు తలకు గాయాల వల్లే జరుగురున్నాయని హెల్మెట్ ధరించడం వల్లఏకాగ్రత బయటి శబ్దాలు తగ్గి డ్రైవింగ్ పై దృష్టి కేంద్రీకరించ వచ్చునని.ట్రాఫిక్ జరిమానా ల నుండి విముక్తి లభిస్తుంది.

హెల్మెట్ కొనే టప్పుడు తప్పని సరిగా ఐ ఎస్ ఐ మార్కు ఉన్నదో లేదో చూసుకోవాలి. కేవలం పోలీసుల నుండి తప్పించు కోవడానికి కాకుండా, మీ ప్రాణాలను కాపాడుకోవడానికి హెల్మెట్ ధరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# కానిస్టేబుల్ మృతి, నివాళులు అర్పించిన ఎస్ఐ మరియు సిబ్బంది.

**తూర్పుగోదావరి/సీతానగరం/మార్చి 16/ జనసముద్రం న్యూస్**

సీతానగరం పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న వెల్ల ప్రసాద్ (47) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. ప్రసాద్ మూడు సంవత్సరాలుగా సీతానగరం పోలీస్ స్టేషన్ నందు నిధులు నిర్వహిస్తున్నారు.

ఈ సందర్భంగా కాకినాడ ప్రసాద్ స్వగ్రామంలో సోమవారం అంత్యక్రియలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్సై డి.రామ్ కుమార్ మరియు సిబ్బంది కలిసి ప్రసాద్ పార్థివదేహానికి నివాళులు అర్పించారు.

అనంతరం వారి కుటుంబ సభ్యులకు కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు.





# మ్రోగిన పదవ తరగతి పరీక్షల గంట

**తూర్పుగోదావరి/ సీతానగరం/మార్చి 16/ జనసముద్రం న్యూస్ :**

సీతానగరం మండలంలో సోమవారం నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. సీతానగరం మండలంలోమొత్తం సీతానగరం మండలంలో నాలుగు సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని ఎంఈఓ స్వామి నాయక్ తెలిపారు. సీతానగరం ప్రభుత్వ పాఠశాల, చిన్న కొండెపూడి గ్రామంలోని ఆర్కే టెక్నో స్కూల్, రఘుదేవపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, వెదుళ్ళపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు సెంటర్లుగా ఉండగా మొత్తం 653 విద్యార్థులకు గాను 650 మంది విద్యార్థులు పాల్గొన్నారని ముగ్గురు విద్యార్థులు గైహాజరు అయినట్లు స్వామి నాయక్ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తును ఎస్ ఐ డి రామ్ కుమార్ ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల వద్ద144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎస్సై అన్నారు.

# పిజిఆర్ఎస్ కు నాలుగు అర్జీలు


**తూర్పుగోదావరి/ సీతానగరం/**
**మార్చి 16/జనసముద్రం న్యూస్ :**

సీతానగరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు నాలుగు అర్జీలు అందినట్లు ఎంపీడీవో ఎం. భారతి తెలిపారు. పురుషోత్తపట్నం గ్రామంలో ఇంటిపై ఉన్న 11 కేవీ విద్యుత్ లైన్‌ను తొలగించాలని ప్రశాంత్ కుమార్ కోరారు.

ఇనుగంటివారిపేట గోదావరి పరివాహక ప్రాంత భూమికి సంబంధించిన కోర్టు డిక్రీ మరియు సర్వే నంబర్లుకొరకువి. దుర్గాప్రసాద్ కోరారు. వంగలపూడిలో తన పొలంలో రీసర్వే నిర్వహించాలని ఎన్. వెంకటనారాయణ దరఖాస్తు చేసుకున్నారు.

ముగ్గళ్ళ గ్రామంలోని ప్రైవేట్ పాఠశాలలకు పంచాయతీ అనుమతులు ఉన్నాయో లేదో తెలపాలని ఎ. సాయికుమార్ కోరారు. అందిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సంబంధిత అధికారులకు పంపినట్లు ఎంపీడీవో తెలిపారు.

# సుజ్ఞాన కుమారికి "విశ్వజనని ఉగాది పురస్కారం - 2026" ప్రదానం



**తూర్పుగోదావరి/సీతానగరం/మార్చి 16/జనసముద్రం న్యూస్ :**

సామాజిక సేవా రంగంలో విశేష కృషి చేస్తున్న సాధన మహిళా మండలి అధ్యక్షురాలు పి.సుజ్ఞాన కుమారి ప్రతిష్టాత్మకమైన "విశ్వజనని ఉగాది పురస్కారం - 2026" లభించింది. మార్చి 15న విజయవాడలో విశ్వజనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొగ్గరపు బ్రహ్మానందం చేతుల మీదుగా ఆమె ఈ అవార్డును అందుకున్నారు. మహిళా సాధికారత, శిశు సంక్షేమం కోసం ఆమె చేస్తున్న సేవలను గుర్తిస్తూ ఈ గౌరవం దక్కింది. ఈ సందర్భంగా సుజ్ఞాన కుమారి మాట్లాడుతూ, ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

# రంజాన్ పవిత్రతకు కు ప్రత్యేకత

- రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సుంకేసుల రఫీ
- రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సుంకేసుల రఫీ ఇఫ్తార్ విందు ప్రత్యేక ఆహ్వానంలో చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి

**రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ మార్చి 16**

భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం చెన్నరాజుపోడు గ్రామ వాస్తవ్యులు రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సుంకేసుల రఫీ ఇఫ్తార్ విందు ఆహ్వానంలో పాల్గొని ఆలీనం చేసుకున్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి ప్రత్యేకంగా మైనారిటీ



నాయకులు పలువురు రాజకీయ కుల మతాలకు వర్గాలకుఅతీతంగా ప్రముఖులు కార్యకర్తలు నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# పుట్టిన ఊరును, జన్మనిచ్చిన తల్లితండ్రులను మరవరాదు



**జనసముద్రంన్యూస్, మాచర్ల రూరల్,పల్నాడు జిల్లా, మార్చి 16;**

పుట్టిన ఊరును జన్మనిచ్చిన తల్లితండ్రులను మరవరాదని మాచర్ల మండలం కొత్తపల్లి మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందరావు అన్నారు. మాజీ సర్పంచ్ అల్లం రామిరెడ్డి 46వ వర్ధంతిని పురస్కరించుకుని అల్లం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్, పెన్నులు, నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. గ్రామ సర్పంచిగా రామిరెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని ఆయన సేవలు ఎనలేనివన్నారు. ప్రతి ఒక్కరూ పుట్టిన ఊరును చదువుకున్న పాఠశాలలను, విద్య నేర్పిన గురువును మరవకూడదన్నారు. ఈ కార్యక్రమంలో అల్లం రామిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ అల్లం కోటిరెడ్డి, పాఠశాల సిస్టర్ రోజారాణి, కరస్పాండెంట్ టీ.రాజమ్మ, ఉపాధ్యాయులు విజయ కుమారి,భారతి,డి లక్ష్మీ మల్లికా, డాక్టర్ రమ్య,అల్లం విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

